కాంగ్రెసొస్తే మూడు గంటలే కరెంటు | రేవంత్ వస్తే నీళ్లు నిల్లు
బీఆర్ఎస్ ఉంటేనే 24 గంటల కరెంటు | కేసీఆర్ ఉంటేనే సాగు పుల్లు
హస్తం వస్తే ఎవుసం దండుగ | అందుకే బీఆర్ఎస్‌కు జై కొడుదాం
కారుంటేనే ఎవుసం పండుగ | కేసీఆర్‌కు జేజేలు పలుకుదాం

- చెట్టి శ్రీలత

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• కొందరికే పరిమితం




కరీంనగర్ నడిబొడ్డున ఉన్న సర్కస్ గ్రౌండ్ తెలంగాణ రాకముందు నిరుపయోగంగా ఉండేది. అప్పుడప్పుడూ క్రికెట్ టోర్నమెంట్లకు వేదికయ్యేది. ఎప్పుడో ఒకసారి ఎగ్జిబిషన్లు జరిగేవి. మైదానం చుట్టూ చెత్త చేరి దుర్వాసన వచ్చేది. చీకటి పడిందంటే చాలు తాగుబోతులు, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారేది. పగటి పూట కూడా పెద్దలు, మహిళలు ఈ మైదానం వైపు కన్నెత్తి చూసేవారు కాదు. పిట్ట గోడమీద చేరిన అల్లరి మూకలు వచ్చిపోయేవారిని అటకాయించేవారు.

• అందరికీ ఆహ్లాదం




కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కరీంనగర్ సర్కస్ గ్రౌండ్‌కి కొత్తరూపు వచ్చింది. రూ.3.50 కోట్ల వ్యయంతో ఉద్యానవనంగా తీర్చిదిద్దారు. ఆట వస్తువులు, సింథటిక్ వాకింగ్ ట్రాక్, బెంచీలు, యోగాసెంటర్, మహిళలు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మించారు. సాంస్కృతిక ప్రదర్శనల కోసం వేదిక ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఉభయ సంధ్యల్లో నగరవాసులు గ్రౌండ్‌లో వాకింగ్ చేస్తున్నారు. సాయంత్రం పూట పిల్లలతో వచ్చి కాలక్షేపం చేస్తున్నారు.

ఫన్‌టాస్టిక్

# ఉచిత గాలి... కమలం హామీ!

**మోడీ** షాలు ఆలోచనల్లో పడిపోయారు. అదానీకి ఏమీ కాదు ఎందుకు దిగులు అని అక్కడున్న వాళ్లు వీళ్లకి వినిపించేట్టుగానే అన్నారు. మీరిద్దరూ అదానీ వెనుక, ముందు ఉన్న తరువాత ఏమవుతుంది అని అనునయించారు.

'మా దిగులు అది కాదు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు. తెలంగాణలో పాత రికార్డులు బద్దలు కొట్టేట్టుగా ఉన్నాం.'

'అంటే గెలుస్తామా?'

'ఏ లోకంలో ఉన్నావయ్యా? రికార్డులు బద్దలు కొట్టడం అంటే గత ఎన్నికల్లో తెలంగాణలో 105 చోట్ల డిపాజిట్లు పోయాయి. ఈ సారి మన రికార్డును మనమే బద్దలు కొడతామేమో అనిపిస్తున్నది.

'జనాలను ఆకట్టుకునే విధంగా కొత్త హామీలు ఏమిద్దామా? అని ఆలోచిస్తున్నాం. మీకూ ఏమైనా తడితే చెప్పండి...' అని షా అడిగారు.

'బొందితో స్వర్గానికి...అంటే ఎలా ఉంటుంది?'

'కరెన్సీ రద్దు సమయంలో జనాలకు బతికి ఉండగానే నరకం చూపించి, 50 రోజులు ఓపిక పడితే స్వర్గం చూస్తారు అని హామీ ఇచ్చాం. ఈ దెబ్బకు తిరుగులేదు... మననే గెలిపిస్తారు... అంటూ ఉత్సాహంగా షాను కౌగిలించుకున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జనం గిలగిలా కొట్టుకునేట్టు చేస్తున్నాం.


'మీ మనసులో ఏముందో నాకు తెలుసు. గిలగిలా కొట్టుకోవడమే కాదు, మనం తప్ప మరో మార్గం లేదని ఒప్పుకుంటారు. అలాంటి హామీ' అని చెప్పుకొచ్చారు.

ఏమిటో ఆ హామీ...

'మనిషి రేషన్ బియ్యం, పెన్షన్, రైతుబంధు, కల్యాణలక్ష్మి ఇవేవీ లేక పోయినా బతుకుతాడు' అని మోదీ చెబితే..

అంతా ఔను అన్నారు.

'కానీ, గాలి లేనిదే మనిషి బతకడు. మనం కొలువైన ఢిల్లీలో కాలుష్యం చూశాక నాకో ఐడియా వచ్చింది. గాలి



కోసం ప్రజలు ఎంతగా తపిస్తారో ఇక్కడ చూశాం'

'అంటే కాలుష్యం నివారణకు చర్యలు తీసుకుంటారా?'

'నో... మనం ప్రతి సమస్యను అవకాశంగా చూడాలి. అలానే కాలుష్యం సమస్యను కూడా ...' గాలి లేనిదే బతకలేరు. గాలికి రేషన్ విధిస్తాం.

'దీని వల్ల నష్టమే కానీ లాభం ఏముంది?'

'ముందు రేషన్ విధిస్తాం, తర్వాత ధర నిర్ణయిస్తాం. అంటే ఇప్పటిలా ఇష్టం వచ్చినట్టు గాలి పీల్చడానికి వీలు లేదు. ధర చెల్లించి గాలి పీల్చాలి.'

'అలా చేస్తే ఎలా గెలుస్తాం?'

'ధర చెల్లించి గాలి పీల్చడానికి జనం అలవాటు పడతారు. అప్పుడు ఎన్నికల్లో ఉచిత గాలి పథకం ప్రవేశ పెడతాం. ఇదొక్కటే కాదు దేవుడిని ఉచితంగా మొక్కవచ్చు. అయోధ్య రామాలయాన్ని ఉచితంగా సందర్శించవచ్చు... అని ఎన్నికల ఉచిత ప్రకటనలు చేస్తాం. ఓట్లే ఓట్లు...'

'అంటే, ఇప్పుడు తిరుపతి లడ్డూల మీద విధించిన జీఎస్టీ తీసేస్తారా?'

'బాబూ... ఒకసారి జీఎస్టీ విధించాక తీసేయడం కుదరదు.

****

గాలికి డబ్బులు వసూలు చేయాలి, అనే ఐడియా అదిరిందంటూ అంతా చప్పట్లు కొట్టి అభినందించారు.

ఉచిత గాలి హామీల ప్రకటన టీవీలో విని ఓటరు మంచం పై నుంచి కింద పడ్డాడు.

వామ్మో వీళ్ళు వస్తే ఇంకేమైనా ఉందా!? ఊపిరి ఆగిపోతుంది అని భయపడ్డాడు.

■ మురళి

# ఆకలి.. నిరుద్యోగం.. అవినీతి..

ఇదీ.. ఇందిరమ్మ రాజ్యం

మొదటిపేజీ తరువాయి...

1969లో ముల్కీ నిబంధనలు మళ్లీ పొడిగించాల్సిన గడువు వచ్చింది. ఈ విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిని సచివాలయ ఉద్యోగులు అడుగుతూనే ఉన్నా.. ఆయన పట్టించుకోలేదు. తెలంగాణ ప్రజల్లో అసహనం పెరుగుతూ వచ్చింది. ఆ తర్వాత ఖమ్మంలో రవీంద్ర అనే విద్యార్థి నిరాహార దీక్ష చేపట్టడంతో.. అక్కడి నుంచి మొదలై 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి దారితీసింది. బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి తెలంగాణ ఉద్యమంపై తుపాకీ ఎక్కుపెట్టింది. విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 400 మందికిపైగా ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్నది.



చెన్నారెడ్డి



అంజయ్య

ఈ పరిణామాల నేపథ్యంలో 1971 సెప్టెంబర్ 30న బ్రహ్మానందరెడ్డిని పక్కన పెట్టిన ఇందిర.. ఆయన స్థానంలో పీవీని సీఎం సీట్లో కూర్చోబెట్టారు. ఆంధ్రాలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం తలెత్తడంతో ఏడాదిన్నర కూడా గడవకముందే 1973 జనవరి 10న పీవీ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. అదే రోజు రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు 11 నెలలు, 1973 డిసెంబర్ 10 వరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగింది! 1973 డిసెంబర్ 10న జలగం వెంగళరావును ముఖ్యమంత్రిని చేశారు. ఆయన ఐదేండ్లు పూర్తి పదవిలో ఉన్నప్పటికీ.. ఆ కాలంలో చోటు చేసుకున్న కల్లోలాలు కోకొల్లలు. ఎమర్జెన్సీకి తోడు రాష్ట్రంలో నక్సలైట్ల ఏరివేత కోసం బూటకపు ఎన్‌కౌంటర్లకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించగా 1978 మార్చి 6న మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. రెండేండ్లు గడవకముందే ఆయన్ని గద్దె దింపి టి.అంజయ్యను సీఎంగా ప్రకటించారు ఇందిర. ఏడాదిన్నర పూర్తికాకుండానే.. ఆయన స్థానంలో భవనం వెంకట్రామ్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారు. ఆయన్నైనా పూర్తి కాలం కొనసాగించారా? అంటే అదీలేదు! ఏడు నెలలకే భవనంను పక్కనపెట్టి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిని తెరపైకి తీసుకొచ్చారు. ఇలా ఐదేండ్ల టర్మ్‌లో నలుగురు ముఖ్యమంత్రులను మార్చి కాంగ్రెస్ సంస్కృతిని ఘనంగా చాటారు ఇందిరాగాంధీ! ఆమె నేతృత్వంలోని కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రులను తరచూ తొలగించడం రివాజుగా ఉండేది. ఇక రాష్ట్ర నేతలు తమ పదవులను కాపాడుకోవడమే పరమావధిగా ఢిల్లీ నేతలను ప్రసన్నం చేసుకోవడానికి అవినీతిని పెంచి పోషించారు.

### ఇందిరాగాంధీ హయాంలో సీఎంల మార్పు

| సీఎం పేరు | పదవీ కాలం | పార్టీ | పని చేసిన రోజులు |
|---|---|---|---|
| 1.కాసు బ్రహ్మానందరెడ్డి | ఫిబ్రవరి 21, 1964 నుంచి 30 సెప్టెంబర్ 1971 | కాంగ్రెస్ | 7 సం|| 244 రో|| |
| 2.పీవీ నరసింహారావు | సెప్టెంబర్ 30, 1971 నుంచి 10 జనవరి 1973 | కాంగ్రెస్ | 1 సం|| 72 రో|| |
| 3. రాష్ట్రపతి పాలన | 11 జనవరి 1973 నుంచి 10 డిసెంబర్ 1973 | కాంగ్రెస్ | 334 రో|| |
| 4.జలగం వెంగళరావు | 10 డిసెంబర్ 1973 నుంచి 06 మార్చి 1978 | కాంగ్రెస్ | 4 సం|| 86 రో|| |
| 5.మర్రి చెన్నారెడ్డి | 06 మార్చి 1978 నుంచి 11 అక్టోబర్ 1980 | కాంగ్రెస్ | 2 సం|| 219 రో|| |
| 6.టీ. అంజయ్య | 11 అక్టోబర్ 1980 నుంచి 24 ఫిబ్రవరి 1982 | కాంగ్రెస్ | 1 సం|| 136 రో|| |
| 7.భవనం వెంకట్రామ్‌రెడ్డి | 24 ఫిబ్రవరి 1982 నుంచి 20 సెప్టెంబర్ 1982 | కాంగ్రెస్ | 208 రో|| |
| 8.కోట్ల విజయభాస్కర్‌రెడ్డి | 20 సెప్టెంబర్ 1982 నుంచి 09 జనవరి 1983 | కాంగ్రెస్ | 111 రో|| |
| 9. ఎన్టీ రామారావు (బర్తరఫ్) | 09 జనవరి 1983 నుంచి 16 ఆగస్టు 1984 | టీడీపీ | 1 సం|| 220 రో|| |
| 10. నాదెండ్ల భాస్కర్‌రావు | 16 ఆగస్టు 1984 నుంచి 16 సెప్టెంబర్ 1984 | టీడీపీ | 31 రోజులు |
| 11.ఎన్టీ రామారావు | 16 సెప్టెంబర్ 1984 నుంచి 02 డిసెంబర్ 1989 | టీడీపీ | 5 సం|| 78 రో|| |

### ఆపరేషన్ బ్లూస్టార్

**పంజాబ్‌లోని** అమృత్‌సర్ స్వర్ణ దేవాలయంలో తిష్ఠవేసిన ఖలిస్థాన్ తీవ్రవాదుల్ని ఏరివేసేందుకు ఇందిర 1984లో 'ఆపరేషన్ బ్లూస్టార్'కు ఆదేశించారు. తర్వాత జరిగిన ఘటనల్లో దాదాపు పదివేల మంది మరణించినట్టు అంచనా. 'ఆపరేషన్ బ్లూస్టార్' ఘటనపై అనంతర కాలంలో ఇందిర పశ్చాత్తాపం చెందారని ఆమెకు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ప్రముఖ నేత ఆర్కే ధావన్ పేర్కొన్నారు.



ఇందిరమ్మ పాలన ఇట్లుండె

| ద్రవ్యోల్బణం | నిరుద్యోగిత | అక్షరాస్యత |
|---|---|---|
| 25% | 11% | 30% |

శిశు మరణాలు (ప్రతి వెయ్యికీ) 140

**కుంభకోణాలు:** తేజా లోన్స్ (1960), కైరాన్ (1963), పట్నాయక్ ఓన్ గోల్ (1965), మారుతీ కుంభకోణం (1974)



### ఆకాశమంత అవినీతి

**కుంభకోణాలు,** అక్రమాలకు ఇందిర పాలనాకాలం నెలవుగా మారింది. దేశమంతటా ఆర్థిక సంక్షోభం నెలకొన్న సమయంలోనే ఆమె కుమారుడు సంజయ్ గాంధీకి 50 వేల మారుతీ కార్ల తయారీ కాంట్రాక్టు లైసెన్స్ ఇచ్చిన ఉదంతం తీవ్ర దుమారాన్ని రేపింది. జనాభా నియంత్రణ పేరిట అవివాహితులకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం వివాదాస్పదమయ్యింది. ఇందిర పాలనలోనే తేజా లోన్స్, కైరాన్ స్కాం, పట్నాయక్ ఓన్ గోల్, మారుతీ లైసెన్స్ వంటి కుంభకోణాలు వెలుగుచూశాయి.



### దేశమంతా కల్లోలమే


**ఇందిర** నియంతృత్వ ధోరణిని నిరసిస్తూ దేశమంతటా విద్యార్థి, నక్సల్ ఉద్యమాలు జరిగాయి. పంజాబ్, కశ్మీర్‌లో ఉగ్రవాదుల చొరబాట్లు, ఈశాన్య రాష్ట్రాల్లో మావోయిస్టుల ఉద్యమాలు, ఎన్‌కౌంటర్లు నిత్యకృత్యమయ్యాయి. ఉద్యోగాలు ఇవ్వాలంటూ నిరుద్యోగులు, ఆదుకోవాలని రైతులు పెద్దపెట్టున ర్యాలీలు తీశారు. అయితే, వాటిపై ఉక్కుపాదం మోపిన ఇందిర ప్రభుత్వం.. వేలాదిమందిని జైలుకు పంపింది. ఒక్క ఎమర్జెన్సీ సమయంలోనే 1.4 లక్షలమందిని అకారణంగా అరెస్టు చేశారు. ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మరణించారు. అప్పుల బాధ తాళలేక, ప్రభుత్వ సాయం అందకపోవడంతో వేలాదిమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.



### నిరక్షరాస్యత పైపైకి

**ఇందిర** హయాంలో నిరుద్యోగిత రేటు 10-11 శాతానికి పైగా ఎగబాకింది. నిత్యం కర్ఫ్యూలు, ఉద్యమాలు, అల్లర్ల కారణంగా పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పడిపోయింది. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన రోజులతో పోలిస్తే, 1976లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్నదంటే ఇందిరమ్మ పాలన సక్కదనాన్ని అర్థం చేసుకోవచ్చు. వైద్య సదుపాయాలు సరిగ్గా ఉండేవి కాదు. 'గరీబీ హఠావో..' అంటూ ఎన్నికల ప్రచారంలో నినదించిన ఇందిర పాలనలోనే గతంలో ఎన్నడూ చూడనంత స్థాయిలో పేదరికం పెచ్చరిల్లింది.

ద లీడర్..



# పురిటిగడ్డ సేవలో ప్రభాకరుడు

## మాటలు తక్కువ.. చేతలు ఎక్కువ
## కేపీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు
## ఎంపీగా ఎన్నో అభివృద్ధి పనులు
## దుబ్బాక ముద్దుబిడ్డ ప్రభాకర్‌రెడ్డి

**సౌమ్యుడు.. మృదు స్వభావి.. చిరునవ్వుతో అందరినీ పలుకరిస్తారు. తక్కువ మాట్లాడి.. ఎక్కువ పనిచేసే పనిమంతుడు. పురిటిగడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో కేపీఆర్ ట్రస్టును నెలకొల్పారు. ఎంతో మంది నిరుపేదలకు సాయం చేశారు. దుబ్బాక ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. సీఎంకు నమ్మిన బంటు.. కేసీఆర్ పోటీచేసి విజయం సాధించిన మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి టికెట్ పొందారు. రెండు సార్లు గెలిచి, కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్నారు. మంత్రి హరీశ్‌రావుకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ దుబ్బాక అభివృద్ధిలో 'కొత్త' కదలిక తీసుకువస్తున్నారు ప్రభాకర్‌రెడ్డి.**

కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక మండలం పోతారం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం పోతారం, చీకోడు, లచ్చపేటలో చేశారు. సిద్దిపేటలో ఇంటర్, డిగ్రీ పూర్తిచేశారు. వ్యవసాయం చేస్తూనే ట్రాన్స్‌పోర్టు రంగంపై దృష్టి సారించారు. అనతికాలంలోనే ఈ రంగంలో రాణిస్తున్నారు. వ్యాపార రంగంలో స్థిరపడిన తర్వాత పుట్టిన గడ్డకు సేవ చేయాలనే లక్ష్యంతో కేపీఆర్ ట్రస్టును నెలకొల్పారు. కరువు కాటకాలకు నిలయంగా మారిన దుబ్బాకలో నిరుపేదలను చూసి చలించారు. వర్షాల కోసం రైతులు అల్లాడుతుంటే.. వరుణయాగం చేశారు. కష్టం ఉన్న ప్రతిచోటా ఆపద్బాంధవుడిగా వచ్చి ఆదుకున్నారు. పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కేసీఆర్ జన్మ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. లచ్చపేటలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మహిళలు కూడా పాల్గొనేలా చేశారు. కూడవెల్లి మల్లికార్జున స్వామి జాతరలో భక్తులందరికీ అన్నదానం చేశారు. అనేక దేవాలయాలకు నిధులు సమకూర్చారు. దైవ కార్యక్రమాల్లో తన దాన శీలతను చాటుకున్నారు. సామాజిక కార్యక్రమాలు చేస్తూనే తెలంగాణ ఉద్యమం పట్ల ఆకర్షితులై 2009 ఎన్నికలకు ముందే కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.

### మాటలు కాదు.. చేతలే..

రెండు సార్లు ఎంపీగా గెలిచిన ఆయన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకునిగా ఉన్నారు. మాటలు తక్కువ పనిఎక్కువ చేస్తారని పార్లమెంట్‌లో ఆయనకు పేరున్నది. జాతీయ రహదారులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సలహా సంఘం కమిటీ, ఎరువులు, రసాయనాల, శక్తి వనరులపై వేసిన స్టాండింగ్ కమిటీల్లో సభ్యునిగా సేవలందించారు.




### అభివృద్ధిలో 'కొత్త' కదలిక..

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. మల్లన్నసాగర్ నుంచి జలాలు అందించి కూడవెల్లికి జీవం పోశారు. 100 పడకల ఆసుపత్రిని తీసుకువచ్చారు. డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లను పేదలకు పంచారు. అత్యాధునిక వసతులతో నూతన బస్టాండ్‌ను నిర్మించారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సహకారంతో దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను తీసుకవచ్చారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో ఉన్నారు.